17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,3 మే 2024


# తెలుగుదేశం మేనిఫెస్టో చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారు

## -పెద్దాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చినరాజప్ప



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఓటమి ఆధ్వర్యంలో విడుదల చేసిన తెలుగుదేశం మేనిఫెస్టో పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని పెద్దాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు గురువారం సామర్లకోట పట్టణ పరిధి 26వ వార్డు, 13వ వార్డులకు చెందిన వైసిపి నాయకులు, పలువురు యువత, మహిళలు తెదేపా లో చేరారు. 26వ వార్డు కౌన్సిలర్ భర్తతో పాటు నక్కాబాబురావు, నక్కాజానకి రామయ్య, నక్కా శ్రీనివాసులు వారి అనుచరులు సుమారు వందమంది గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే స్థానిక 13వ వార్డుకు చెందిన పెయ్యాల చక్రవర్తి తో పాటు సుమారు 30 మంది స్థానిక నాయకులు కాళ్ళ రవీంద్ర ఆధ్వర్యంలో స్థానిక తెదేపా పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్ వర్క్ షాప్ వద్ద తెదేపా లో చేరారు. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు, కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయానికి పూర్తిస్థాయి కృషి చెయ్యాలని ఎమ్మెల్యే రాజప్ప వారికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొర, నిమ్మకాయల కిరణ్, పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసిపిలోకి భారీ చేరికలు

-సుమారు 300 మంది చేరిక
-కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి వేణు
-శాటిలైట్ సిటీలో టిడిపికి గడ్డు పరిస్థితి
-పార్టీని వీడుతున్న సీనియర్ నాయకులు



**రాజమహేంద్రవరంరూరల్,మేజర్‌న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్‌నియోజకవర్గం శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పలువురు మంత్రి మరియు వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ పలివెల లలిత మరియుపొట్నూరి ప్రతాప్,బాదర్లనాగమణి ఆధ్వర్యంలో.. నక్కా కుమారి, బురద సరస్వతి, పాలాడి సుబ్బలక్ష్మి, పందిరిపల్లిబాలకుమారి,కొమ్మనాపల్లి గడ్డమ్మ, ఎలమర్తి సూర్య కుమారి, సల్లా వెంకట మహాలక్ష్మి, ఎల్లా ధనలక్ష్మి, వంటేటిదుర్గ,పోలవరపు నాగమణి, కొమ్మనపల్లి రమణ, ఆశా వెంకన్న, ఆశా లావణ్య, బాదర్ల నాగమణి, బాదర్ల వెంకటేశ్వరరావు,పొట్నూరి వీరవేణి, పొట్నూరి దుర్గా భవాని, మహతి అక్కయ్య,ఎల్లాసుధారాణి,అల్లు అమ్మని, పాలాటిసుబ్బరాజు,సయవంతులలక్ష్మి, సయ వంతుల రూప శ్రీ,జక్కల లక్ష్మి పొట్నూరి వెంకటలక్ష్మి, చాంధీ బీబీ, నక్కిన దేవి, జక్కల నాగభూషణం, రాంబడ్డి రాణి, బీబీ, పాలకుర్తి రమణమ్మ, ఫలపు రాజేశ్వరి, బోయి సరిత, యెల్ల సత్యవేణి, పోతుల బిందు, నడిపిల్లి లక్ష్మి, నడిపిల్లి సింహాచలం,సమయమంతుల రమణ కుమార్,పాటి వెంకటలక్ష్మి పత్రిరాంబాబు,కుమారి స్వామి, పత్రి శ్రీను, ఆముదాల వెంకట్, కుమారి భజేష్, కుమారి వెంకటేష్, పత్రి పోసియ్యా, కుమారి ప్రసాద్, పత్రి కోటేశ్వరరావు, పత్రి వెంకటేష్, కుమారి ప్రసాద్, పత్రి దుర్గా ప్రసాద్, ఆముదాలవెంకటేష్, కుమారి కోటేష్ తో పాటు సుమారు 600మందితో వైఎస్సార్సీపీలో చేరారు. వారందరికీ మంత్రి వేణు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రివేణు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నిక ల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు.

పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీఅండగా ఉంటుందన్నారు.జగనన్న పాలనలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించామన్నారు. జగనన్నపాలనలోప్రతి కుటుంబానికి కనీసంఒక్కపథకమైన అందిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిఅందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగా లన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు. పార్టీ తరపున ప్రతి ఒక్కరూ ఇంటింటి ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసేలా చూడాలని కోరారు.

జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా అవసరాలకు తగినట్టు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటి గ్రామంలోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరూ హాజరయ్యారు

## ఒక్క అవకాశం ఇవ్వండి..

## .నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

### - పరమట శ్యామ్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలు నడపడమే తన లక్ష్యమని అమలాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అల్లవరం మండలంలో కోడూరుపాడు, గుడాల, తాడికోన గ్రామాల్లో ప్రజలను కలిసి విజల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ప్రజలు వద్దకు వెళ్లి టీడీపీ పార్టీ లో తమకు జరిగిన అన్యాయం వివరిస్తూ 29 సంవత్సరాలుగా ప్రజలు మధ్య ఉన్నగాని టీడీపీ గుర్తుంచలేదని,అన్ని పార్టీలునుండి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఒక అవకాశం ఇచ్చి ఓటు వేసిగెలిపించాలని అమలాపురం నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని శ్యామ్ కుమార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అడపా కృష, బుడ్డిగా శ్రీను, శివగంగ శ్రీను, ఇంటూపల్లి నాగబాబు,తోత్తరముడి సాయి, జాంగా బుజ్జి, గుత్తుల కృష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, యళ్ల భద్రరావు, నందుల సత్యనాయడు, బడుగు చందు, పరమట భీమ మహేష్, జిత్తుక సచిన్, నక్కా బాలనాగ సురేష్, యళ్ల సత్యనారాయణ, పరమట నాగేశ్వరరావు, మరియ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## త్వరలోనే ప్రజాపాలన రాబోతోంది

### - ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



అమలాపురం, మేజర్ న్యూస్ : అయిదేళ్ల విధ్వంసకర జగన్ పాలన నుంచి విముక్తి పలికేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిరాజు) అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ ఉన్న గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని దాట్ల సుబ్బరాజు నిర్వహించారు. తొలుత చిలకా చెరువు వద్ద నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచే విధ్వంసం మొదలయ్యిందని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు వైసీపీ పాలనతో తీవ్ర విఘాతం కలిగిందన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన పోయేందుకు ఈ ఎన్నికల ద్వారా ప్రతీ ఒక్కరూ చ్కైతన్యవంతులై ఓటుహక్కును వినియోగించుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేయలన్నారు. అంధకారంలోకి వెళ్లిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును తిరిగి మరలా గాడిలో పెట్టేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలన అత్యవసరమన్నారు. అతి త్వరలోనే ప్రజాపాలన రాబోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ముమ్మిడివరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి బదులు

# అంధకారం మిగిలింది

### - కూటమి ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధూర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అభివృద్ధి అంటూ జరిగిందంటే గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, ఈ అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అంతా శూన్యమేనని అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ బాలయోగి అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని, త్వరలోనే ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమలాపురంలోని యెండూరి కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా హరీష్ మాధూర్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఉమ్మడిగానే ప్రచారం చేస్తున్నామని, ప్రజలంతా ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నారన్నారు. కోనసీమ రైల్వే లైను గురించి ఈ అయిదేళ్ల కాలంలో ఎటువంటి చర్యలు తీసుకున్న పరిస్థితి లేదని ఆరోపించారు. తాను అధికారంలో లేకపోయినా ఎన్నో సార్లు ఢల్లీకు వెళ్లి రైల్వే శాఖ మంత్రిని కలిసి మాట్లాడడం జరిగిందని గుర్తుచేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి రైతులకు ప్రయోజనంగా నాఫెడ్ కేంద్రాలను ఏర్పాటు, యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, టూరిజం విషయంలోను, అమలాపురం ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంమ గురించి తాను ఎంపీ గెలిచిన వెంటనే ప్రత్యేక దృష్టిసారిస్తానని హరీష్ మాధూర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, ఆశెట్టి ఆదిబాబు, చెరుకూరి సాయిరామ్, మంతెన అశోక్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ కూటమితో తీవ్ర నష్టం

### - పాస్టర్ల సమావేశంలో విశ్వరూప్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎన్‌డిఏ కూటమితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆధ్వర్యంలో గురువారం రమణారావు ఇంటి వద్ద నియోజకవర్గ స్థాయి క్రైస్తవ సంఘాలు వైసిపి కార్యకర్తలు అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులు విశ్వరూప్, రాపాక వరప్రసాద్ లు హాజరయ్యారు. రమణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభ్యర్థులు విశ్వరూప్, రాపాక లు ప్రసంగించారు. ముఖ్యంగా దళితులు బడుగు బలహీనవర్గాలతో పాటు మైనారిటీలను అణిచివేతకు గురి చేసే కుతంత్రాలతో కూటమి పార్టీలు దేశంలోనూ రాష్ట్రంలోనూ ముందుకు వస్తున్నాయని వాటిని తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. అలాగే పేదలకు గుడ్ సీడ్ ఫౌండేషన్ నెలకొల్పి దాని ద్వారా యువ నాయకుడు రమణారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. రమణారావు నేతృత్వంలో వైసిపి పార్టీ నియోజకవర్గంలో రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుందని విశ్వరూప్ ఆశాభావం వ్యక్తం చేశారు. రమణారావు మాట్లాడుతూ అమలాపురం అసెంబ్లీ పార్లమెంటు అభ్యర్థులు విశ్వరూప్ రాపాక లను అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తాను తన అనుచరులు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సభాముఖంగా రమణారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వరూప్, రాపాక ఎంఎల్‌సి లు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్ లను రమణారావు సునీత దంపతులు సత్కరించారు. సమావేశంలో ఎంపిపి లు కుడుపూడి భాగ్యలక్ష్మి, ఇళ్ల శేషారావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నంరాజు, ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్ర రావు, ఎంపిటిసి వంగా గిరిజ కుమారి,వైసిపి రాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, చెల్లుబోయిన శ్రీను, బొడ్డు బుజ్జి, ఎఎంసి చైర్మన్ దంగేటి డోలామణి, వైసిపి మండల అధ్యక్ష కార్యదర్శులు బద్రి బాబ్జి, పినిపే జయరాజు ఆయా గ్రామాల చర్చ్‌ల పాస్టర్లు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలనలో ప్రజలకు సమగ్ర పాలన

# ప్రాతినిధ్యం కల్పించేందుకు ఎన్నికలు

### - కలెక్టర్ హిమన్స్ శుక్లా



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పాలనలో ప్రజలకు సమగ్ర ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రజాస్వామ్యంలో నిష్పక్షపాత, నిర్బంధ రహిత ఎన్నికల నిర్వహణ వ్యవస్థ అత్యంత కీలకమని భావించి 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. దీనికోసం రాజ్యాంగ బద్ధ ఎన్నికల సంఘం ఉందనీ.ఇదిశాసనసభల నుంచి పార్లమెంటు వరకు అన్ని రకాల ఎన్నికలను జరుపుతోందన్నారు. తద్వారా ప్రజాస్వామ్య విలువలనుపరిరక్షించడంతో పాటుగా,పాలనలోఅందరికీ సమాన అవకాశాలను కల్పిస్తోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి వివరంగా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.భారతదేశం ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరిస్తోందన్నారు. పాలనా నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజా సంక్షేమ విధానాలను రూపొందించడంలో ప్రజల తరపున ప్రజాప్రతినిధులు పాల్గొనే వ్యవస్థనే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అంటారన్నారు.పరిపాలనా నిర్వహణ కోసం ప్రజలు తమ ప్రతినిధులను ఎంపిక చేసుకోవడానికి ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల నిర్వహణకు భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన వ్యవస్థే ఎన్నికల సంఘం అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఏర్పాటైన భారత ఎన్నికల సంఘం స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పక్ష పాతంగా నిర్ణీత కాలవ్యవధుల్లో, సమర్థంగా ఎన్నికలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు.. ప్రజలు తమ రాజకీయ ప్రతినిధులను ఎన్నుకోవడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 అవకాశం కల్పిస్తోందని. దాని ప్రకారం అర్హత ఉన్న వారందరికీ ఓటు హక్కు లభించిందన్నారు.. దీనినే సార్వ జనీన వయోజన ఓటుహక్కు అంటారన్నారు.. కుల, మత, జాతి, లింగ, విద్య, ఆర్థిక స్థితి, ప్రాంతం, వర్గం తదితర అంశాలతో సంబంధం లేకుండా, వివక్ష రహితంగా, నిర్ణీత వయస్సు ఉన్న వయోజనులంతా ఓటు హక్కు పొందవచ్చునన్నారు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న ఏర్పడిందని. 2010, జనవరి 25 నాటికి 60 వసంతాలు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా ఏటా జనవరి, 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు.ఆర్టికల్ 324(6) ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్ల అనుమతితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో సిబ్బందిపై కేంద్ర ఎన్నికల సంఘానికే సర్వాధికారం ఉంటుందన్నారు.. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి లేకుండా వారిని బదిలీ చేయడం లేదా పదోన్నతులు కల్పించడం చేయకూడదన్నారు. 1990–1996 కాలంలో కేంద్ర ఎన్నికల సంఘం పదో ప్రధాన ఎన్నికల అధికారిగా పనిచేసిన టి.ఎన్.శేషన్ ఎన్నికల చట్టాలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అత్యంత కఠినంగా అమలుచేసిన అధికారిగా ప్రసిద్ధులయ్యారన్నారు. అర్హులైన ఓటర్లందరికీ ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయడం, ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై పరిమితులు విధించడం మొదలైన వాటిపై దృష్టి సారించారన్నారు.

## సార్వత్రిక ఎన్నికలలో ఎక్స్‌పెండిచర్ రిజిష్టర్‌లు పరిశీలన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :**పెద్దాపురం ఆర్వో కార్యాలయంలో గురువారం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి,ఎక్స్‌పెండిచర్‌ఎన్నికల పరిశీలనాధికారి ఎ.ఆషిఫ్ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులు, ఏజెంట్లతో ఖర్చులకు సంబంధించి సమీక్షించి అనంతరం రిజిష్టర్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్వో సీతారామారావు, అభ్యర్థులు, ఏజెంట్లు, తదితరులు ఉన్నారు.

**Format C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **TANGELLA UDAY SRINIVAS, D.No. 2-3-14, GEORGE STREET, PITHAPURAM - 533450, KAKINADA DIST (Andhra Pradesh)**

Name of Political Party : **JANASENA PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **06-KAKINADA PARLIAMENT CONSTITUENCY**

**I, TANGELLA UDAY SRINIVAS** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**XI. Name of the Parliamentary Constituency - 6-Kakinada Parliamentary Constituency**
**Name of the Candidate - Tangella Uday Srinivas**

| S.No. | | |
|---|---|---|
| 1 | Criminal antecedents | |
| | a. Nature of Offences<br>b. Case Number<br>c. Name of Court<br>d. Whether Charges are framed or not (Yes or No)<br>e. date of conviction if any<br>f. Details of punishment undergone, if any<br>g. Any other information required to be given. | 1. Sec 406 of IPC Alleged dispute between franchise and landlord<br>**F.I.R. No - 0163/2023,** Gomithin Nagar PS, Lucknow, Uttar Pradesh<br><br>Framing of charges and pendency of case not known |
| 2 | The reasons for the selection of the candiadate section shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and more "winniability" at the polls (not more than 100 words) | |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | |

**Sd/- TANGELLA UDAY SRINIVAS**
**JANASENA PARTY**
**06 - KAKINADA PARLIAMENT CONSTITUENCY**

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
3 మే 2024


# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**- రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:**రామచంద్రపురం మండలం హసన్‌బాధ గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ విజయం కోసం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన పెద్దమ్మాయి అరుణమ్మ, పెద్ద కోడలు స్వాతి, చిన్న కోడలు దివ్యశ్రీ గడపగడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్య ప్రకాష్‌ని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులునాగిరెడ్డి సతీష్‌రావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకు అండగా నేనుంటా - వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో చప్పిడివారి సావరంలో ఇంటింటి ప్రచారం లో ఎన్‌డిఎ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి యొక్క కష్టాలు ఇబ్బందులను అడిగి తెలుసుకుని.. తాను అధికారులకు రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. జరుగుతున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థి సైకిల్ తెలుగుదేశం పార్టీ తరపున సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, సత్యవాడ శ్రీహరి పంతులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# టిడిపి జనసేన బిజెపికి ఓటేద్దాం

## రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిద్దాం- కొండబాబు





**కాకినాడ సిటీ,మేజర్‌న్యూస్ :** టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి ఆంధ్రరాష్ట్రాన్నిఅభివృద్ధిపదంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కొండబాబు మాజీ శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణతో కలిసి స్థానిక 18వ డివిజన్‌నందుపర్యటించారు. ఈసందర్భంగా కొండబాబు చిక్కాల మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ మోసపూరిత మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి అక్రమ సంపాదనే ధ్యేయంగా పాలన కొనసాగించి, ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేశారని, ఆంధ్ర రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి అని, సైకిల్ గుర్తుకే ఓటు వేసి కాకినాడ అసెంబ్లీ అభ్యర్థిగా తనను, గ్లాస్ గుర్తుపై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్ ను గెలిపించుకుంటే కాకినాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ప్రతీ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులుబొడ్డు శివాజీ, గాది శివరామకృష్ణ, నల్లూరి తులసి శ్రీనివాస్, గుమ్మల చిన్న, తుమ్మిడి అనిల్, జగతాని రాము, గంటపల్లి వెంకట గణేష్,మల్లాడి ప్రసాద్, పెన్నంరెడ్డిబుజ్జి, యిమ్మడిశెట్టి గోపి, గెరడా దుర్గాప్రసాద్, పాల్గొన్నారు

# తంగెళ్ల గెలుపుకై సమన్వయంతో పనిచేస్తున్నాం

**- తుని నియోజకవర్గంలో దాదాపు ప్రచారాన్ని పూర్తి చేసాం**

**- కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు మధు వీరేష్**




**తుని, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంటు జనసేన ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, తుని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్యను విజయ తీరాలకు చేర్చేందుకు సమన్వయంతో పనిచేస్తున్నామని కాకినాడ పార్లమెంటు జనసేన తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవ్ మధు వీరేష్ అన్నారు. గురువారం ఆయన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు వీరేష్ విలేకరులతో మాట్లాడుతూ... తుని పట్టణం, తుని మండలం, తొండంగి మండలం, కోటనందూరు మండలంలో గల దాదాపు అన్ని గ్రామాల్లోనూ, పట్టణంలో 15 వార్డులలోను కూటమి అభ్యర్థుల గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించామని, తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఎంపీగా విజయం సాధిస్తే కాకినాడ పార్లమెంటు పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనులను కరపత్రాల రూపంలో ముద్రించి తుని నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశామని తెలిపారు. విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచి పార్టీ బలంగా ఉండాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటుచేసి సమన్వయంతో ముందుకు సాగుతున్నామన్నారు. తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ను కాకినాడ ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఈ జిల్లా ప్రజలపై ఉందన్నారు. ఏ జిల్లాకైనా, ఏ గ్రామానికి అయినా అభివృద్ధి ముఖ్యమని, అటువంటి అభివృద్ధి చేయగలిగిన ఏకైక వ్యక్తి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ అని తెలిపారు. జనసేన మరియు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పేరు చెప్పగానే ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. తుని నియోజకవర్గ ప్రచార బాధ్యతలు చేపట్టిన నాటినుండి కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వివిధ రూపాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించామని దేవు మధు వీరేష్ తెలిపారు. ఈ రాష్ట్రానికి కూటమి గెలుపు చాలా అవసరమని, కాకినాడ జిల్లాకు తంగేడు ఉదయ్ శ్రీనివాస్ గెలుపు కూడా అవసరమన్నారు. సుదీర్ఘచేర ప్రాంతం కలిగిన కాకినాడను అభివృద్ధి చేయగలిగిన ఏకైక యువ నాయకుడు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాత్రమేనని తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఆయన వెంట తుని నియోజకవర్గ వీర మహిళా విభాగం ఇంచార్జ్ కృష్ణవేణి, కోటనందూరు మండలం శ్రీనివాస్ మరియు విభాగాల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మధు వీరేష్ ఆధ్వర్యంలో... జనసేనలో చేరికలు



**తుని, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ మధు వీరేష్ ఆధ్వర్యంలో తుని పట్టణ పరిధిలో గల 20వ వార్డులో ఉప్పరగూడెం నుండి భారీ ఎత్తున యువత జనసేనలో చేరారు. వీరందరికీ దేవు మధువీరేష్ టీం కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవ్ మధు వీరేష్ మాట్లాడుతూ... కూటమి మేనిఫెస్టో పేద ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని, ఎక్కడికి వెళ్లినా మేనిఫెస్టోపై ప్రశంసలు వర్షం కురుస్తుందని, కూటమి మేనిఫెస్టోకు ఆకర్షితులై, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ నాయకత్వాన్ని మెచ్చి పెద్ద ఎత్తున యువత, మహిళలు జనసేన పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం తధ్యమని, కాకినాడ పార్లమెంట్ ఎంపీగా తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. తుని పట్నం 20వ వార్డు యువత చోడిశెట్టి గణేష్, జనసేన శివ, నాగేంద్ర ప్రభాకర్, రమణ, అప్పన్న, వీరబాబు, పండు, మంగరాజు, చంద్రు శ్రీనివాస్, గజ్జెల శ్రీను, ఏసుబాబా, అర్జన, శ్రీను మరియు అధిక సంఖ్యలో జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ జనసేన నాయకులు, స్థానిక జనసేన నాయకులు, దేవు మధు వీరేష్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గెలుపే లక్ష్యంగా...మధు వీరేష్ విస్తృత ప్రచారం

**- పేదలకు అండగా ఉండే కూటమి అభ్యర్థులను గెలిపించండి**

**- కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవు మధు వీరేష్**



**తుని, మేజర్‌న్యూస్ :** కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవు మధు వీరేష్ వాడవాడలా విస్తృత ప్రచారం చేస్తూ... అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గురువారం తుని పట్టణం 27వ వార్డు మరియు కోటనందూరు మండలం కాకరపల్లి, చిన్నయ్యపాలెంలలో పనికి ఉపాధి హామీ పథకం కూలీలతో గుడ్ మార్నింగ్ జనసేన కార్యక్రమం నిర్వహించారు. 600పైగా ఉపాధి కూలీలకు టీ అందించారు. కూటమి మ్యానిఫెస్టో ని చదివి వివరించారు. కాకినాడ జనసేన అభ్యర్థిగా ఉన్న తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, చిన్న వయసులోనే టీ టైం అధినేతగా ఎదిగి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని, అటువంటి వ్యక్తిని కాకినాడ ఎంపీగా గెలిపించుకుంటే జిల్లా మొత్తం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అటువంటి వ్యక్తిని గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కు గ్లాస్ గుర్తుపైన, తుని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్య కు సైకిల్ గుర్తు పైన ఓటు వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు మండల అధ్యక్షుడు పెదపాత్రుని శ్రీనివాస్, కాకరపల్లి జనసేన నాయకులు పెనుముచ్చు ప్రవీణ్, తుని నియోజకవర్గ జనసేన నాయకులు అంకారెడ్డి రాజా శేషు, స్థానిక జన సేన నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ రావాలి అని ఆత్రేయపురం గ్రామం నుండి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకట్ రాజు ఆధ్వర్యంలో క్షత్రియ సామాజికవర్గానికి చెందిన కొంతమంది పార్టీలో చేరారు. వారికి తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కల్సికట్టుగా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు, సీనియర్ నాయకులు ముదునూరి రామబద్రిరాజు, ముదునూరి శ్రీనివాసరాజు, సుబ్బరాజు, సాగి చక్రవర్తి, వేగేసిన విశ్వనాథరాజు, లక్ష్మీపతి రాజు తదితరులు ఉన్నారు.

# ఓటు వేయండి..పోలింగ్ శాతాన్ని పెంచండి

**- బి.జె.పి.నాయకుడు ఇళ్ళ వేంకటేశ్వరరావు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇళ్ళ వెంకటేశ్వరరావు ప్రజలను యువతను కోరారు. ఓటు మన భారత రాజ్యాంగం కల్పించిన హక్కు, ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది, స్వచ్ఛమైన సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడానికి ఓటు ఒక ఆయుధం అన్నారు. వేసవికాలం సెలవులు కారణంగా ఓటు హక్కు కలిగిన విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు ఏదో ఒక తీర్థయాత్రకు విహారయాత్రలకు వెళ్లడం వలన తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వలన పోలింగ్ శాతం తగ్గిపోతుంది కావున ప్రతి ఒక్కరు తమ ఓటును వేసి పోలింగ్ శాతాన్ని పెంచవలసిందిగా ఇళ్ళ వెంకటేశ్వరరావు కోరారు.


## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **VASAMSETTI SUBASH, S/o Satyam, D.No.32-7-2, Lalitha Nagar, Ramachandrapuram (T) & (M), Dr.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT -533255**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **42-RAMACHANDRAPURAM**

**I, VASAMSETTI SUBASH** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S.No. | Name of the Court | Case No. & Date | Status of Case(s) | Section of the Acts Covered & Brief description of Offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | C.R. No. 65/2019 C.C.No. Not Known | Closed | U/s-110(e) keeping habitual criminal under control when there is possibility of repetition. |
| 2 | II AJFCM, Amalapuram | Cr.No.138/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152, 332, 336.. 427, 188, 353 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 3 | II AJFCM, Amalapuram | Cr.No.139/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152,332, 336, 427, 188, 353, 324, 435 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 4 | II AJFCM, Amalapuram | Cr.No.140/2022 C.C.No. Not Known | Pending | u/s 341, 143, 144, 147, 148, 151, 336, 435, 186 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Wrongful restraint, unlawful assembly and others. |
| 5 | II AJFCM, Amalapuram | Cr.No.141/2022 C.C.No. Not Known | Pending | u/s 307,143, 144, 1417, 148, 452, 436, 435, 188 r/w 149 IPC and Ser: 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder, unlawful assembly and others. |
| 6 | PDM AJFCM, Amalapuram | Cr.No.126/2022 C.C.No. 1651/22 | Pending | U/s 143, 144, 147, 148, 151, 152, 155, 452, 436, 353, 332, 427, 188, 307, 120-8, 109 R/W 149 IPC, 364 OF PDPP ACT, SEC 3(2)(V), 3(2)(VA) OF SC ST POA Act, amended AS 1 OF 2016 and 128/2022 U/S 436, 143, 144, 147,148, 188, 353, 452, 151, r/W 149 IPC & SEC. 32 of AP Police Act of Amalapuram Taluq PS Unlawful assembly and others |
| 7 | PDM AJFCM, Amalapuram | Cr.No.127/2022 C.C.No. 1652/ 2022 | Pending | U/s 143, 144, 147, 148, 188, 452, 151,436, 307 109, 120(B) R/W 149 IPC AND SEC 32 AP POLICE ACT AND SEC 3(2)(V), 3(2)(VA) of SC ST POA Act, amended AS 1 OF 2016 of Amalapuram Taluq PS. Unlawful assembly and others |
| 8 | PDM AJFCM, Amalapuram | Cr.No.38/2017 C.C.No.541/ 2018 | Pending | U/s 324,r/w.34 IPC Voluntarily causing hurt and others |
| 9 | AJFCM, Amalapuram | Cr.No.132/2015 C.C.No. Not Known | Pending | U/s 384,r/w.511 IPC&U/s 170,420, r/ w.34 IPC, & section 2(i) of prevention of Insult to National Honour Act1971,& section.177/9,of MV Act, Extortion and others |
| 10 | AJFCM, Amalapuram | Cr.No.49/2015 C.C.No. Not Known | Pending | U/s 341, 353,56,r/w.149 IPC, 114,115, r/ w 109 IPC Wrongful restraint and others |
| 11 | AJFCM, Amalapuram | Cr.No.9/2010 C.C.No. Not Known | Closed | U/s 353,506,290 r/w 34 IPC, Amalapuram town PS Assault against public servant |
| 12 | AJFCM, Amalapuram | Cr.No.45/2015 C.C.No.12/2018 | Closed | U/s 341,506 (II) r/w 149 IPC Wrongful restraint and others |
| 13 | AJFCM, Amalapuram | Cr.No.46/2015 C.C.No. Not Known | Closed | U/s 309 IPC Attempt to commit suicide |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No. | Name of the Court & Date(s) of Order(s) | Description of Offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/-VASAMSETTI SUBASH**
**TELUGU DESAM PARTY**
**42-RAMACHANDRAPURAM**

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
3 మే 2024


# భాస్కర రామారావు సేవలు మరువలేనివి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ఎమ్మెల్యే బొడ్డు భాస్కర రామారావు సేవలు మరువలేనివని పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం ఉదయం బొడ్డు భాస్కర రామారావు 3వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం సామర్లకోట పట్టణంలోని మఠం సెంటర్లో ఏర్పాటు చేసిన భాస్కర రామారావు నివాళి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాజప్ప, భాస్కర రామారావు తనయులు వెంకట రమణ చౌదరిలు విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరిలు పాల్గొని భాస్కర రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా భాస్కర రామారావు నియోజక వర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చాలివేంద్రాన్ని వారు ప్రారబించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, కాపావరపు కుమార్, నిమ్మకాయల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్ టీవీ పేరుతో గిరిజన సొమ్ము స్వాహా చేసిన సిపిఎం -బిజెపి విమర్శ

**కూనవరం, మేజర్ న్యూస్ :** భద్రాచలం డివిజన్లోని ఎనిమిది మండలాలకు చెందిన గిరిజనుల వద్ద టెన్ టీవీ కొనుగోలు కోసం కోట్లాది రూపాయలు వసూలు చేసి ఎప్పటి వరకు గిరిజనకు ఇవ్వలేదని బిజెపి ఒక ప్రకటనలో తెలిపింది. భీమవరంలో జరిగిన బిజెపి ఎన్నికల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య సిపిఎం పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు . బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత పట్ల సిపిఎం విమర్శలు మానుకోవాలని వైసిపి పార్టీని గెలిపించేందుకు సిపిఎం పోటీలో ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నీలకంఠం నోముల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సీరియస్

## - విధుల్లో చేరిన జాయింట్ కమిషనర్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** దాదాపు మూడు నెలల తర్వాత ఆ అధికారికి పోస్టింగ్ దక్కింది. అది కూడా వచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అవ్వడంతో ఆయన ఆఘమేఘాలపై విధుల్లో జాయిన్ కావాల్సి వచ్చింది. గతంలో కాకినాడ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) వైస్ చైర్మన్‌గా పనిచేస్తున్న సుబ్బారావు వివిధ కారణాలతో సెలవు పెట్టారు. అనంతరం ఆయనను మూడు నెలల క్రితం ప్రభుత్వం దేవాదాయ శాఖలో రాజమండ్రి జాయింట్ కమిషనర్‌గా నియమించింది. ఆయన విధుల్లో చేరెందుకు ప్రతిరోజు కమిషనర్ కార్యాలయం చుట్టూ తిరిగేవారు. కానీ దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆయనను విధుల్లో చేర్చుకునెందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆయన పాపం సెలవులో ఉండిపోయారు. జీతం కూడా లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆదేశాలు అమలు కాలేదు. ఆయనను పూర్తిస్థాయి జాయింట్ కమిషనర్‌గా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చినప్పటికీ దేవాదాయ కమిషనర్ మంత్రి సిఫార్సు మేరకు ఇన్చార్జ్ జాయింట్ కమిషనర్‌గా కాకినాడ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజును కొనసాగిస్తూ వచ్చారు. దీంతో హైదరాబాద్ కు చెందిన సీనియర్





జర్నలిస్ట్ మంత్రిప్రగడ లక్ష్మణరావు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. 212 జీవోకు వ్యతిరేకంగా దేవాదాయశాఖలో వ్యవహారాలు జరుగుతున్నాయని, పూర్తిస్థాయి అధికారిని నియమించి మూడు నెలలైనా ఆయనను విధుల్లోకి చేర్చుకోవడం లేదంటూ ఫిర్యాదు చేసారు. దీంతో సెక్రటేరియట్ అధికారులు స్పందించారు. రాత్రికి రాత్రి విధుల్లో చేరిపోవాలని బుధవారం సాయంత్రం ఆదేశాలందాయి. దీంతో బుధవారం రాత్రి ఆయన విధుల్లో చేరారు. ఎట్టకేలకు పోస్టింగ్ వచ్చిన మూడు నెలల తర్వాత ఆయన దేవాదాయశాఖ రాజమండ్రి రీజినల్ జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. ఉత్తరాంధ్ర, ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల జాయింట్ కమిషనర్‌గా సుబ్బారావు వ్యవహరించనున్నారు. సుబ్బారావు గతంలో రామచంద్రపురం ఆర్డీవోగా కూడా పనిచేశారు. ఆయన నీతి నిజాయితీగల అధికారిగా గుర్తింపు పొందారు. సౌమ్యుడు. వివాదరహితుడు. అయితే గుడాలో పని చేస్తున్నప్పుడు ఓ ప్రజాప్రతినిధి నిబంధనలకు విరుద్ధంగా పనిచేయమని ఒత్తిడి తేవడంతో ఆయన సెలవుపై వెళ్లాల్సి వచ్చింది. సెలవు పెట్టి వేరే పోస్ట్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు చేపట్టింది ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే ఆయనకు దేవాదాయశాఖలో జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ వచ్చింది. కానీ మంత్రి అంగీకరించలేదు. ఎట్టకలకు మూడు నెలల తర్వాత ఓ జర్నలిస్టు పుణ్యమాని ఆయనకు న్యాయం జరిగింది. దేవాదాయశాఖలో పారదర్శకంగా పరిపాలన జరిగేందుకు, ఆలయాలలో నిత్య దీప దూప నైవేద్యాలు సక్రమంగా జరిగేందుకు, అర్చకులు, సిబ్బంది మధ్య సమన్వయంతో భక్తులనే భగవంతునిగా భావించి పనిచేసేలా చర్యలు తీసుకుంటానని సుబ్బారావు తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవడం సామాజిక బాధ్యత




**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోవడం మన సామాజిక బాధ్యత అని జిల్లా స్వీప్ నోడల్ అధికారులు కే. ఎన్ .జ్యోతి, ఎస్. సుభాషిణి లు విజ్ఞప్తి చేశారు.గురువారం నిడదవోలు టౌన్ హాల్ నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు నిర్వహించిన స్వీప్ ర్యాలీలో వి హెచ్, పి హెచ్ దివ్యాంగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఐదేళ్లకు ఒకసారి మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం కల్పించినట్లు తెలియ చేశారు. అటువంటి ఓటు హక్కును పొలింగ్ కేంద్రాల కు వొచ్చి వినియోగించడం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల లో చైతన్యం కల్పించటం కోసం దివ్యాంగుల ఓటర్లు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్ర్యమంలో తూర్పు గోదావరి జిల్లా వి హెచ్, పీ హెచ్ వికలాంగ హక్కుల సమితి అధ్యక్షుల ఆధ్వర్యంలో దివ్యంగులు పాల్గొని స్ఫూర్తి నివ్వడం జరిగిందన్నారు..మే 13 వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సా.6 వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటేలా నినాదాలు చేశారు.

## ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో తాత్విక బాలవికాస్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్విక బాల వికాస్ వేసవి శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన జేఎన్టీయూకే ప్రొఫెసర్ గుంటూరు వెంకట సీతారామ దీక్షితులు శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మహోన్నత మానవ విలువలు పాటించే ఈ ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరంలో శిక్షణ పొందిన ప్రతీ ఒక్కరూ మీ మీ గృహాలకు చేరుకున్న తర్వాత కూడా నేర్చుకున్న విజ్ఞానాన్ని ఆచరించి, 10 సంవత్సరాల తర్వాత కనీసం 10మంది పిల్లలలో మానసిక పరివర్తన తీసుకు రాగల్గితే తాత్విక బాల వికాస్ లక్ష్యం నెరవేరినట్లే అని అన్నారు. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా వేసవి శిక్షణా శిబిరాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ వారం రోజులలో పిల్లలు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, నూతనోత్సాహాన్ని పొందాలని అన్నారు. తాత్విక బాల వికాస్ ప్రధాన సమన్వయ కర్త ఏవివి సత్యనారాయణ మాట్లాడుతూ 2-5-24 నుండి 8-5-24 వరకు 7 రోజులలో వేసవి శిక్షణా శిబిరం పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా స్వామి వారి దివ్య ఆశీస్సులతో నిర్వర్తించబడుతుందని, అజెండాలోని వివిధ అంశాలను సభకు తెలియచేశారు. పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి అంతర్జాలం ద్వారా వారి ఆశీస్సులు ప్రసాదించారు. అదే విధంగా అమెరికా నుండి మాతాజీ శ్రీమతి ప్రభావతిగారు కూడా వారి శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగేశ్వరరావు హాస్య భరిత సన్నివేశాలతో పిల్లలను ఆనందింప చేశారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ.. విద్యచే వివేకం, వివేకం ద్వారా మానవుడు ఉన్నత స్థితికి చేరుకోగలడని అన్నారు. అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు సభా సంచాలనం చేయగా, పీఠం సెంట్రల్ కమిటీ మెంబర్ ఎన్టీవీ ప్రసాద వర్మ వందన సమర్పణ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### - ఇఇ ప్రభాకరరావు



**పెద్దాపురం, రూరల్ మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలోగల 132కె.వి.లైన్ మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ కారణంగా ఉదయం7 నుంచి 11 గంటల వరకు 11 కెవి ఆర్.బి.పట్టణం సబ్ స్టేషన్ నుంచి సిబిదేవం ఫీడర్ మరియు ఇండస్ట్రియల్ ఫీడర్ ఎల్‌సి కారణంగా ఆర్.బి.పట్టణం సబ్‌స్టేషన్‌పరిధిలో ఆర్.బి .పట్టణం, ఆర్.బి.కొత్తూరు, చినబ్రహ్మదేవం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.డి.ఎస్ .ప్రభాకర్ (ఎలక్ట్రికల్ ఆపరేషన్స్ ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్. పెద్దాపురం) తెలిపారు.

## మరిడమ్మ దేవస్థానం వద్ద మజ్జిగ పంపిణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భక్తుల సౌకర్యార్థం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్‌కుమార్,సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ పాల్గొన్నారు.

## సేవ అనేది గుప్తదానం లాంటిది

### -సుంకర ఫౌండేషన్



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** సమాజంలో సేవ అనేది గుప్తదానం లాంటిదని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు వీరా స్వాములు పేర్కొన్నారు. ఈ మేరకు ఏలేశ్వరం విజయ నర్సింగ్ హోమ్ నందు డా.వినయ్ సుంకర ఫౌండేషన్ మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం ని విజయ ఫౌండేషన్ అధినేత, ప్రముఖ దైవ సేవకుడు వైద్యులు సఖి రెడ్డి విజయబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టులు మాట్లాడుతూ డాక్టర్ విజయబాబు ప్రజలకు అందిస్తున్న సేవలు గుప్తదానం లాంటివి అని పేర్కొన్నారు. విజయబాబు మాట్లాడుతూ ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం కి దాదాపు 120 మంది మహిళలు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ట్రైనర్ గా అల్లంపల్లి రూప వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు సహదేవుడు, చిదంబరం, సూర్య లక్ష్మి, ప్రభాకర్ పాల్ ,దివాన్ చెరువు నుండి ఫౌండేషన్ సభ్యులు కుమారి, సౌమ్య, నాగమణి ,మీనా తదితరులు ఉన్నారు.


## సంక్షేమ సారధి జగన్ - అభివృద్ధి దాత వంగా గీత

### -జగ్గయ్య చెరువు కాలనీలో వైఎస్ఆర్సిపి ఇంటింటా ప్రచారం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సంక్షేమ సారధి సీఎం జగన్మోహన్ రెడ్డి, అభివృద్ధి దాత వంగా గీత అని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగనన్నతోనే సాధ్యమవుతుందని జగ్గయ్య చెరువు వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. జగ్గయ్య చెరువు కాలనీలో 20, 22వ వార్డులలో గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న హయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగా గీత, కాకినాడ పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఉన్న చలమలశెట్టి సునీల్ కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపుచ్చేందుకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి కట్టుకొని మరోసారి అబద్ధపు మేనిఫెస్టోతో ముందుకు వస్తున్నారని, వారి హామీలను, అబద్దపు మాటలను ఏపీ ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, కౌన్సిలర్లు బండి రవికుమార్, చింతాడ నీలవేణి, పిఠాపురం పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు నల్లమిల్లి పవన్ కుమార్, నాయకులు మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, పెంకె శ్రీ లక్ష్మి, మాదిరెడ్డి రవికుమార్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఓ, ఏపిఓ శిక్షణా తరగతులను పరిశీలించిన ఆర్వో



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గం సం బంధించి, గురువారం పిఓ మరియు ఏపిఓల రెండవ విడత శిక్షణా తరగతులు స్థానిక లూథరన్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో సీతారామారావు మాట్లాడుతూ పిఓ, ఏపిఓలకు ఎన్నికలకు సంబంధించి పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ప్రతీ పిఓ మరియు ఏపిఓలు ఇవిఎంలు వినియోగించేలా ఇవిఎం ల్యాబ్ ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో పిఓలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం మీద నెట్టడానికి పెన్షన్ దారులను వైసిపి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుంది

### -మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షం మీద నెట్టడానికి పెన్షన్ దారులను మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరిగేలా కుట్ర పన్నిందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరు శివ రామచంద్రరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్దిరాజు మాట్లాడుతూ మండలంలోని పెన్షన్ దారులు ఈ నెలలో తమకు అందాల్సిన పెన్షన్ ఏ అకౌంట్ లో పడిందో తెలియని అయోమయ పరిస్థితిలో ఇటు బ్యాంకులు, అటు పోస్ట్ ఆఫీసులు, మరోపక్క సచివాలయం చుట్టూ తిరిగి వడదెబ్బకు గురవడం జరిగిందన్నారు. అలానే కొన్ని బ్యాంకుల్లో పడిన పింఛన్ సొమ్ములు పాత బకాయిలు జమ చేసుకుంటామని వృద్ధులకు చెప్పడంతో ఆందోళనకు గురవుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని ఆయన కోరారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు సందర్భంగా ప్రజలను మభ్యపెట్టడానికి అభివృద్ధి పనులు పాంప్లెట్లు రూపంలో పంచి పెడుతున్నారనిపాంప్లెట్లు కే పరిమితమైన సచివాలయ, ఆర్ బి కే, వైయస్సార్ క్లినిక్లు బేస్మెంట్, స్లాబ్ లకే పరిమితం అయ్యాయని ఎక్కడ భవనాలు పూర్తయిన దాఖలాలు లేవని విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత లోపాలతో నిర్మించారని విమర్శించారు. గత ఎన్నికల్లో ముంపు మండలాల తో పాటు దేవీపట్నం మండలంప్రజలకు 5 లక్షల ప్యాకేజీ ఇస్తానని నమ్మించి మోసం చేశారని ఇప్పుడు మొఖం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డిఓటు అడుగుతారని ఆయన విమర్శించారు. ఈ మేరకుఈనెల 13న జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే నని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వడుగుల జ్యోతి, ముప్పన కేశవ్, సిహెచ్ అప్పారావు, కేబుల్ మూర్తి,అంకం రవికుమార్, ముప్పన సావిత్రి, మధు, శ్రీను, కాసుల మ్మనాయకులు కార్యకర్తలు మహిళలు ఉన్నారు.

## జిల్లాలో హెూం ఓటింగు ప్రక్రియ ప్రారంభం

### -జిల్లాలో 7 నియోజక వర్గాలలో హెూం ఓటింగు కోసం 69 బృందాలు, 400 సిబ్బంది నియామకం..
### -జిల్లాలో అంగీకారం తెలియ చేసిన 1306 మంది ఓటర్లు ..
### -అంగీకారం తెలిపిన 85 ప్లస్ ఓటర్లు 648 , పిడబ్ల్యూడి ఓటర్లు 658 మంది
### - కలెక్టర్/డి ఈ వో మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు నేలా ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలలో భాగంగా జిల్లాలో 85 ఏళ్లు నిండిన ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరుగుతోందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె..మాధవీలత తెలిపారు. గురువారం స్థానిక దానవాయి పేట ప్రాంతంలో హెూం ఓటింగు ప్రక్రియ కలెక్టర్ మాధవీలత, మునిసిపల్ కమిషనర్ దినేశ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో 85 ఏళ్లు నిండిన ఓటర్లు 8283 మంది, నలభై శాతం పైబడిన దివ్యాంగ ఓటర్లు 19718 మంది ఉన్నారని పేర్కొన్నారు. వారిలో జిల్లాలో 85 ఏళ్లు నిండిన ఓటర్లు 648 మంది , దివ్యాంగ ఓటర్లు 735 మంది ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ఫారం 12 ద్వారా తమ ఆమోదం తెలియ చేసారన్నారు. జిల్లాలో హెూమ్ ఓటింగు కోసం తూర్పు గోదావరి జిల్లాలో మే 2 వ తేదీ, మే 8 వ తేదీ లలో హెూం ఓటింగు కోసం ఓటర్ల ఇంటింటికీ పంపడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం ఉదయం 400 మంది ఉద్యోగులు, పోలీస్ లతో కూడిన 69 బృందాలు విధుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అన్నీ ఇళ్ళు సందర్శించి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. ఒక వేళ ఓటరు ఈరోజు అందుబాటులో లేని ఎడల మే 8 వ తేదీన ఓటు హక్కును వేసేలా మరో సారి ఇంటింటికీ వెళతారన్నారు. ఆరోజు కూడా ఓటు వెయ్యని ఎడల ఓటు వేసే అవకాశం కోల్పోతారని తెలిపారు. కావున హెూం ఓటింగు కోసం ఫారం 12 అందచేసిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజమండ్రీ సీటి అసెంబ్లి నియోజక వర్గంలో 85 ప్లస్ ఓటర్లు 142 మంది దివ్యాంగులు ఓటర్లు 65 మంది కోసం 10 హెూమ్ ఓటింగు బృందాలు , సిబ్బంది 40 మంది నియమించామని ఆర్వో కే. దినేష్ కుమార్ తెలిపారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్, రాజమండ్రీ అర్బన్ అసెంబ్లి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కే. దినేష్ కుమార్, సెక్టరాల్ అధికారులు, హెూం ఓటింగు బృందం పాల్గొన్నారు.

## ప్రతి సమస్య పరిష్కారం-సీపీఎం పార్టీతోనే సాధ్



**కూనవరం,మేజర్‌న్యూస్ :** ఇండియా బ్లాక్ బలపరచిన సీపీఎం పార్టీ అభ్యర్థి లోతా రామారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బందారు రవికుమార్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కొమరం పెంటయ్య అధ్యక్షతన మండలంలోని గుండువారిగూడెం నుండి ప్రారంభమైంది. అభ్యర్థి లోతా రామారావు కి హారతి ఇచ్చి పూల మాలలతో స్వాగతం పలికారు గ్రామస్తులు. డప్పు వాయిద్యాలు మోగుతుండగా ప్రజా నాట్య మండలి కళాకారుల నాట్యలు చేస్తూ కోలాహలంగా మొదలైంది.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ చట్టాల అమలు కేవలం సీపీఎం ఎమ్మెల్యేలు, ఎంపీ లు ఉన్నపుడు మాత్రమే అమలు అయ్యాయని అన్నారు. ఈ రోజు పోలవరం ప్యాకేజీ, పునరావాసం గురించి మాట్లాడే నాయకులు లేరని ముంపు వాసులను పట్టించుకొనే నాధుడు లేరని అన్నారు. గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలు అస్సలు పట్టించు కోలేదని ఇపుడు ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు. స్పెషల్ డి.ఎస్సీ. ప్రకటించలేదని, 3జీఓ ని రద్దు చేసి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేసారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరగాలంటే సీపీఎం. పార్టీ గెలవాలని అన్నారు.గతంలో సీపీఎం పార్టీ ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి తప్ప ఇంకా ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.అనంతరం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు సీపీఎం మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాడే వారికి అధికారం ఇస్తే అసెంబ్లీ లో పోరాడి మీ సమస్యలు తీరుతాయని అన్నారు.లోత రామారావుకి ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉందని, పట్టుదల నాయకుడని అన్నారు. ఈ ప్రాంత యువత సరైన విద్య, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ప్రతి ఒక్క సమస్య పరిస్కారం కావాలంటే సీపీఎం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సీపీఎం నాయకులు కారం పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీమంతుల వెంకటరమణ,సీపీఎం పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య మేకల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.